సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 18, ఫిబ్రవరి 2024




# దండు సారయ్య ఆధ్వర్యంలో సమ్మక్క, సారలమ్మ గద్దెల ఏర్పాటు

-కొత్త కాలనీలో తొలి సారిగా వనదేవతల వేడుకలు



7 లో..

# సహాకారమా... 'స్వాహా'కారమా



**కర్షకుని కష్టం కాజేస్తున్న కంత్రి గాళ్లు**

- ఆరోపణలు ఫుల్.. చర్యలు నిల్
- ముగ్గురు మంత్రులు ఉన్న ముడుపులదే పై చేయి!
- ఫిర్యాదుల మాటున పెరుగుతున్న మూటల బరువు
- కాసులు కురిపిస్తున్న కర్షకుని కష్టం కంటి తుడుపు చర్యగా తనిఖీలు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:**-దేశంలోని మూడు-అంచెల స్వల్పకాలిక సహకార రుణ వ్యవస్థ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు దిగువ స్థాయిలో పనిచేస్తున్నాయి.వీటిలో దాదాపు 13 కోట్ల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలదే కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## భద్రాచలంలో భారీగా గంజాయి స్వాధీనం

-నిషేధిత గంజాయిని తరలిస్తున్న 8 మంది అరెస్ట్
-కోటి విలువ చేసే 4 క్వింటాల గంజాయి స్వాధీనం
-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



8 లో..

## ఆధునీకరించిన జాఫర్ బావి ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి .పి గౌతమ్



2 లో..



## పట్టు బట్టి .. మధిర అభివృద్ధి



- మధిర నియోజకవర్గంలో అభివృద్ధికి భట్టి విక్రమార్క తొలి అడుగు
- అంతర్గత రహదారుల నిర్మాణానికి 334 కోట్లు మంజూరు
- త్వరలోనే రూ 100 కోట్లతో మధిరలో ఇంటిగ్రేటెడ్ గురుకుల కళాశాల నిర్మాణానికి భూమి పూజ
- మధిర అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధికి ప్రణాళికలు

2 లో..

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు





2 లో..

## నేడు జిల్లాకు రానున్న ఉపముఖ్యమంత్రి బట్టి, మంత్రి కోమటిరెడ్డి

2 లో..

" ప్రభునందు మృతినొందు మృతులు ధన్యులు " ప్రకటన 14 :13

జ్ఞాపకార్థ ప్రార్థన కూడిక



కీ॥శే॥ దారా నాగరత్నం గారు
మరణం : 08-02-2024

మా తల్లి గారైన
దారా నాగరత్నం గారు
ది.08-02-2024 గురువారం ప్రభువు నందు నిద్రించినారని తెలియజేయుటకు చింతించుచున్నాము.
ది.18-02-2024 ఆదివారం ఉదయం మా స్వగృహమునుందు మధిర , ఆత్కూరు గ్రామంలో జ్ఞాపకార్థ కూడిక జరుగును.
కావున తెలియజేయటమైనది.

ఇట్లు : కుమారుడు
దారా బాలరాజు

# సహకారమా.....స్వాహాకారమా..

దేశంలోని అన్ని సంస్థలు అందిస్తున్న కేసీసీ రుణాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు వాటా 41%(3.01 కోట్ల మంది రైతులు)గా ఉంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ద్వారా కేసీసీ రుణాలు పొందుతున్న వారిలో 95 %(2.95 కోట్ల మంది రైతులు)చిన్న మరియు సన్న కారు రైతులు ఉన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పెద్ద ఎత్తున నిధుల స్కాం జరగటం చర్చనీయాంశంగా మారింది. తల్లాడ మండలం లోనీ సహకార సంఘాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందినప్పటికీ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంలో ఆశించిన మేరకు చర్యలు తీసుకోలేకపోతున్నారు అనే మాట వాస్తవం. మండలంలోని ఓ ప్రాథమిక సహకార సంఘం యొక్క చైర్మన్ పదవికోసం సుమారు 25 లక్షలు పైగా వెచ్చించి చైర్మన్ పదవిని కొనుగోలు చేశాడంటే,మారిన ఈ రాజకీయ వ్యవస్థలో ఆ పదవిని అడ్డం పెట్టుకొని ఎన్ని లక్షలు సంపాదించుకోవచ్చు. ఏమేరకు అవినీతి,అక్రమాలకు పాల్పడవచ్చు,ఎంతమంది రైతుల పొట్ట కొట్టవచ్చు అని ఊహించుకుంటేనే ఆశ్చర్యం కలగక మానదని విశ్లేషకులు అంటున్నారు. మండల కేంద్రంలోని తల్లాడ ప్రాథమిక సహకార సంఘంలో సుమారు 50 లక్షల రూపాయలు మేరా అవినీతి అక్రమాలు జరిగాయని రైతులు,పలు మీడియా సంస్థలు గొంతు ఎత్తి అరిచిన కంటితుడుపు చర్యలతో అధికారులు సరిపెట్టారు అని రైతులు అంటున్నారు. విచిత్రం ఏమిటంటే కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని రైతులు సొసైటీ సిబ్బందిని నిర్బంధించిన అనంతరం ప్రైవేట్ వ్యక్తుల ఖాతాల నుంచి ధాన్యం సొమ్ము తమ అకౌంట్లో జమ చేశారని రైతులు విచారణ అధికారుల ముందు గగ్గోలు పెట్టిన తమకు సంబంధం లేదన్నట్టు నామమాత్రపు విచారణతో ముగించారంటే ఒకే గూటి పక్షుల విచారణ వెనక ఉన్న ఆర్థిక బంధం ఏ పాటితో,వారి మాటల వెనుక మూటలు బరువు ఎంతో అర్థం చేసుకోవచ్చని రైతులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు సంవత్సర కాలం పాటు కూడా లేని సొసైటీ చైర్మన్ పదవి కోసం అవిశ్వాస తీర్మానం పెట్టకుండా సుమారు ఐదు నుంచి పది లక్షల వరకు డైరెక్టర్లకు ముట్ట చెబుతున్నారంటే ఈ పదవి ద్వారా వచ్చే రాబడి ఎంత ఉంటుందో ఊహించుకుంటేనే ఆశ్చర్యం కలుగుతుందని రైతులు అంటున్నారు. కొంతమంది చైర్మన్లు తమ పదవులను అడ్డం పెట్టుకొని రెవెన్యూ శాఖ అధికారులతో కుమ్మక్కై నకిలి పహానిలు కూడా సృష్టించి రుణాలు పొందుతున్నారనే ఆరోపణలు కోకోల్లలు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో రాష్ట్ర క్యాబినెట్లో జిల్లా నుంచి హేమ హేమీలైన ముగ్గురు మంత్రులున్న విచారణకు వచ్చేసరికి ముడుపులదే పైచేయి అయిందని రైతులంటున్నారు. మండలంలో ఉన్న తల్లాడ,కుర్ణవల్లి,గంగాదేవి పాడు సొసైటీలలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఫుల్ గా ఉన్న చర్యలు మాత్రం శూన్యమని రైతులంటున్నారు. ఏదేమైనా మండలంలో మాత్రం కర్షకుని కష్టం ప్రాథమిక సహకార సంఘాల ద్వారా కొంతమందికి కాసులు కురిపించిందని,పాలకులు మారటమే సమస్యకు పరిష్కార మార్గమని ఆలోచించి కార్పొరేట్ శక్తులతో ప్రలోభాలకు గురి చేసిన తాము పడ్డ కష్టం ముందు ఇవేమీ సరితూకవని ఊహించని తీర్పునిందించారు. రాష్ట్రంలో పాలన మారింది. కొత్త ప్రభుత్వం ఏర్పడింది కానీ కర్షకుని కష్టం కాజేసిన కంత్రిగాళ్ళపై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని రైతులు,మేధావులు అంటున్నారు.

# పట్టు బట్టి మధిర అభివృద్ధి

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో అగ్రభాగాల నిలిపేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేని పరిస్థితుల నుండి 2009లో నియోజకవర్గాల పునర్విభజన తో మధిర శాసనసభ్యునిగా పోటీ చేసి విజయం సాధించిన తర్వాత మారుమూల ప్రాంతంగా ఉన్న మధిరకు సుమారు రూ.1800 కోట్లతో అభివృద్ధికి బాటలు వేసిన ఘనత భట్టి విక్రమార్కదే అనడంలో సందేహం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంగా అభివృద్ధికి ఆమడ దూరంలో నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గానికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని అది కేవలం భట్టి విక్రమార్కతోనే సాధ్యం అన్న విశ్వాసాన్ని నమ్మకాన్ని ఆయనపై ఉంచి గెలుపుకు కృషి చేసిన ప్రజల కు ఇచ్చిన మాట మేరకు తొలివిడతగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోపే 334 కోట్ల రూపాయలను గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేటాయించడం మధిర అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం.

రాష్ట్ర ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఆర్థిక శాఖ మంత్రిగా కీలక భూమిక పోషిస్తున్న ఆయన రాష్ట్ర సమగ్ర అభివృద్ధి తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో భాగంగా నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులు రహదారుల విస్తరణాలు విద్య ఉద్యోగ ఉపాధి రంగాల పై ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. గడిచిన 15 ఏళ్లుగా శాసనసభ్యునిగా కొనసాగుతున్న ఆయన రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై సమగ్రమైన ఆలోచనల మేరకు అన్ని రంగాల్లో అన్ని నియోజకవర్గాలకు సముచిత అభివృద్ధికి నిధుల మంజూరు కు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ప్రతి నియోజకవర్గంలో 100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ గురుకుల కళాశాల ఏర్పాటుకు అడుగులు వేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో మధిర నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ కళాశాల ఏర్పాటుకు త్వరలోనే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క భూమి పూజ చేయనున్నట్లు సమాచారం.

**మధిర పట్టణం పై ప్రత్యేక దృష్టి**

మున్సిపాలిటీ గా ఉన్న నియోజకవర్గ కేంద్రంలో తన మార్కు అభివృద్ధికి శ్రీకారం చుట్టేందుకు భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. అంతర్గత రహదారుల విస్తరణతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కాశీ పవిత్రత కలిగిన మహిమాన్విత మహా మృత్యుంజయ స్వామి ఆలయ అభివృద్ధి వైరా నది పై మధిర మడుపల్లిని అనుసంధానిస్తూ బ్రిడ్జి నిర్మాణానికి కూడా త్వరలోనే భూమి పూజ చేయనున్నట్లు సమాచారం. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గ నియోజకవర్గం గా అభివృద్ధి చేసేందుకు లక్ష్యాన్ని ఎంచుకున్న భట్టి విక్రమార్క ఆ దిశగా ప్రతి మండల కేంద్రాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో కృషి చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే మండలాల వారిగా గ్రామాల వారీగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై నివేదికలను తెప్పించుకున్న ఆయన ఆ దిశగా అవసరమైన చర్యలకు నిధుల కేటాయింపుతో అడుగులు వేసేందుకు సిద్ధమయ్యారు.

**ఇందిరా డైరీ తో మహిళా సాధికారత**

దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనల ఆశయాలలో ఒకటిగా ఉన్న మహిళ సాధికారత పై తొలి నుండి దృష్టి సారించిన భట్టి విక్రమార్క మధీర నియోజకవర్గంలో ఇందిరమ్మ డైరీ నీ ఏర్పాటు చేయడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కు 2012-13 లోనే బీజం వేశారు. అనివార్య కారణాలు మారిన రాజకీయ భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో మరుగున పడిన ఇందిరమ్మ డైరీ తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే జీవం పోసుకుంది. త్వరలోనే ఈ ప్రాజెక్టు పూర్తి చేసే దిశగా ప్రత్యేక అధికార యంత్రాంగంకు బాధ్యతలను అప్పగించిన సంగతి తెలిసిందే.

## నేడు జిల్లాకు రానున్న ఉపముఖ్యమంత్రి బట్టి, మంత్రి కోమటిరెడ్డి

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం కి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటీరెడ్డి వెంకటరెడ్డి విచ్చేయనున్నారు. ఉదయం 8 గంటలకు బేగంపేట నుండి బయలుదేరి 9.10 నిమిషాలకు సారపక లోని భద్రాచలం పబ్లిక్ స్కూలుకు చేరుకుంటారు. అక్కడ అఫీషియల్, నాన్ అఫీషియల్స్ ను కలుసుకొని అక్కడి నుండి 9.30 నిమిషాలకు శ్రీ సీతారామ చెంద్ర స్వామివారి ని దర్శించుకొనున్నారు. 10.10 కి ఐటిడిఏ కార్యాలయంలో గవర్నింగ్ బాడీ మీటింగ్ కి హాజరుకనున్నారు. అక్కడి నుండి 11.40 కి భద్రాచలం పబ్లిక్ స్కూల్ కి చేరుకొని హెలికాప్టర్ ద్వారా 12.10 కి ఖమ్మం చేరుకుని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుని కుమార్తె రిసెప్షన్ లో పాల్గొనున్నారు. అనంతరం 1.45 లకు హెలికాప్టర్ లో హైద్రాబాద్ చేరుకోనున్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
వేరు వేరు ప్రదేశాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలంలో పెనుబల్లి గ్రామం నుండి గంగదేవి పాడు గ్రామం వెళ్లే దారిలో గొల్లమందల లక్ష్మణరావు బైక్ పై గంగదేవిపాడు వైపు వెళుతుండగా గంగదేవిపాడు నుండి వియ్యం బంజర వస్తున్న బొలోరె వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం రంగారావు బంజర వద్ద ఆగి ఉన్న టాటా ఏసీ ని ద్విచక్ర వాహనంపై వియ్యం బంజర వైపు వస్తున్న గుర్తుతెలియని వ్యక్తి ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు గుర్తించి హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం లక్ష్మణరావును ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆధునీకరించిన జాఫర్ బావి ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి .పి గౌతమ్





ఖమ్మం, (సూర్య బ్యూరో)శనివారం రూ. 61.80 లక్షల వ్యయంతో చేపట్టిన స్థానిక ఖిలాలోని జాఫర్ బావి పునరుద్ధరణ, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్ల మార్గాన్ని, లైటింగ్ ని ప్రారంభించారు. చారిత్రక సంపదను పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రేరణి నృత్యం, ఖవ్వాలి లు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు కార్పొరేటర్లు కమర్తపు మురళి,కన్నెం వైష్ణవి ప్రసన్న కృష్ణ, ముక్తాల కమల,సరిపూడి రమాదేవి,ఆళ్ల నిరీష, గోళ్ళ చంద్రకళ, దొడ్డ నగేష్, కర్నాటి కృష్ణ, మాదూరి ప్రసాద్, మిక్కిలేని మంజుల జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం అర్బన్ సిఐ, యస్ ఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన అడ్వకేట్ దిలీప్, ప్రభాకర్, ఉస్మాన్.

# ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారి ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం

## 2023-2024 విద్యా సంవత్సరం రాష్ట్ర స్థాయి మరియు జిల్లాస్థాయిలో అవార్డుల ప్రధానోత్సవం

ఖమ్మం సూర్య బ్యూరో : భక్త రామదాసు కళాక్షేత్రంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారి ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంకు గాను నిర్వహించిన ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1500 స్కూళ్ల యందు విద్యార్థులు పలు సబ్జెక్టులోని మ్యాథ్స్ , సైన్స్ , ఇంగ్లీష్ జనరల్ నాలెడ్జ్ మరియు పెయింటింగ్ సైబర్ నిర్వహించగా దాదాపు 7 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీ పరీక్షలను ఐబిఓ వారు రెండు స్థాయిల యందు నిర్వహించారు . ప్రథమ స్థాయి పరీక్షలు వారి పాఠశాల యందు స్కూల్ ఉపాధ్యాయ సమక్షంలో జరిగినది . తద్వారా స్కూల్ టాపర్స్ మరియు క్లాస్ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులు అందరిని రెండవ స్థాయి కాంపిటేటివ్ పరీక్షలకు ఎంపిక చేయడం జరిగింది . 2024 జనవరి నెల 28వ తారీఖున ఆదివారం రోజు అన్ని పాఠశాలలో నుండి దాదాపు 500 మంది విద్యార్థులు ఎంపిక కాగా ఎస్బిఐటి కాలేజీలో ఐబీఓ వారి సిబ్బంది ఆధ్వర్యంలో సెకండ్ లెవెల్ ఎగ్జామ్ ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు . ఇతర జిల్లాల నుంచి ఎంతోమంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను చాటారు . ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో నిలిచిన విద్యార్థులకు అవార్డు ప్రధాన ఉత్సవం నిర్వహించారు . జిల్లాల నుండి ఎంపికైన విద్యార్థులందరికీ ఐబీఓ సంస్థ ఆధ్వర్యంలో అర్బన్ సిటీ ఇన్ఫ్రా డెవలపర్ రమేష్ బాబు మరియు








మేనేజింగ్ పార్ట్నర్ ఎం వెంకట్ రెడ్డి మరియు జోయల్ డేనియల్ చేతుల మీదగా ఈ అవార్డులు అందించడం జరిగింది . అదేవిధంగా 2023 24 సంవత్సరంకుగాను ఉత్తమ సేవలను అందించిన పాఠశాల ప్రిన్సిపల్ లను కరస్పాండెంట్లను మరియు కోఆర్డినేటర్లను ఐబీఓ సంస్థ ప్రముఖుల ఆధ్వర్యంలో సన్మానించారు . ఈ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ అంతోటి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ఉన్న సృజనాత్మకతను ప్రతిభను విద్యార్థి దశలోని గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా వారు భవిష్యత్తుల్లో ఎదుర్కొనబోవు పోటీ పరీక్షలు యందు ఎంసెట్ , ఈసెట్ , జేఈఈ గవర్నమెంట్ జాబ్స్ మరియు ఇతర పోటీ పరీక్షల యందు సునాయాసంగా ఎదుర్కొని వారు అనుకున్న లక్ష్యాలను సాధించడానికి ఈ ఒలంపియాడ్ పరీక్షలు దోహదపడుతుంది అన్నారు . ఈ సందర్భంగా ఇంత ఘనంగా ప్రోత్సహించి అన్ని జిల్లాల స్కూల్ల యాజమాన్యాలు తల్లిదండ్రులు ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు . అదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా మరియు రాష్ట్రస్థాయి అవార్డులు పొందుకున్న విద్యార్థులు అందరికీ అభినందనలు తెలియపరిచారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథిగా విచ్చేసిన వారు ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనంగా నిర్వహించిన విద్యార్థులను ఇలాంటి కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ నిర్వహించి అర్హత పొందిన విద్యార్థులను ప్రోత్సహించుచు వారి సృజనాత్మకతను ఈ విధంగా ప్రపంచానికి సమాజానికి పరిచయం చేస్తున్న సంస్థ డైరెక్టర్ శ్రీ అంతోటి రామకృష్ణను అభినందించారు . ఈ కార్యక్రమంలో ఐబివో స్టేట్ ఇన్చార్జి కావ్య , డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ దివ్యస్వాతి , స్వీత, త్రిషా , కిరణ్ , సాత్విక్ , నాగేశ్వరావు , పవన్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు .

# ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 మంది దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ




ఖమ్మం సూర్య ప్రతినిధి: ఎన్.ఆర్.ఐ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో గణేష్ బోనాల నిలయం లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా మునిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి పాల్గొని 25 మంది దివ్యాంగులకు 3 లక్షల రూపాయలు విలువచేసే వీల్ చైర్స్ లను , ఎంబీబీఎస్ చదువుతున్న బీదా విద్యార్థికి 1 లక్ష రూపాయలు బట్టినేని ట్రస్ట్ వారు అందజేశారు . దివ్యాంగులకు , పేద విద్యార్థులకు నిరుపేద మహిళలకు ఎన్నారై ఫౌండేషన్ వివిధ రకాల సేవలతో పాటు , జీవితాల్లో వెలుగులు నింపటం అభినందనీయమని మునిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు . ప్రభుత్వం తరఫున దివ్యాంగులకు సహాయ కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయటం , దివ్యాంగుల జీవితాలకు లబ్ధి చేకూర్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ బయ్యన బాబు , అధ్యక్షులు బోనాల రామకృష్ణ , ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో 54 డివిజన్ కార్పరేటర్ మిక్కిలినేని మంజుల మిక్కిలినేని నరేంద్ర చౌదరి , బట్టినెని నాగ ప్రసాద్ , కోశాధికారి పసుమర్తి రంగారావు , వాసిరెడ్డి అర్జునరావు , ముదాలగర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా కే.సీ.ఆర్ జన్మదిన వేడుకలు

## – రోగులకు పండ్లు పంపిణీ..

**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్** తెలంగాణ తొలి , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డా శంకర్రావు, యాగంటి శ్రీనివాసరావు, వల్లభనేని పవన్, ఎస్ కే రఫీ, అయూబ్ పాషా, మల్లూరు అంకం రాజు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మండల తహసీల్దార్‌గా.. ఎస్ సంపత్‌కుమార్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 17) మండల తహసీల్దార్‌గా సోమనబోయిన సంపత్‌కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.కుసుమంచి తహసీల్దార్‌గా పని చేసిన సంపత్‌కుమార్ బదిలీపై కారేపల్లి మండలానికి వచ్చారు. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించిన వంకాయల సురేష్‌కుమార్ కుసుమంచికి బదిలిపై వెళ్ళారు.సింగరేణి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సంపత్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు.అందరి సహకారంతో సమస్యలను పరిష్కారించటం జరుగుతుందన్నారు.



# ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డుకు అర్హులు : వాసిరెడ్డి రామనాథం

**తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమాన నటుడు రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ కు కచ్చితంగా భారతరత్న ప్రకటించాలి : కూరపాటి వెంకటేశ్వర్లు**



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 17 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో గత వారం రోజులుగా ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని రాష్ట్రపతికి అభ్యర్థన కార్యక్రమం జరుగుతుందని దినిలో భాగంగా ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై వారు సంతకం చేసిన పోస్ట్ కార్డ్ ను పోస్ట్ బాక్స్ లో వేసి వారి పూర్తిమద్దతు తెలుపుతూ మాట్లాడారు విశ్వవిఖ్యాత నటసార్వభౌములు చిత్ర పరిశ్రమలో తన నటనతో ప్రజల హృదయాలను గెలుచుకున్న మహానటులు అంతేకాక రాజకీయ రంగ ప్రవేశం చేసి అనతి కాలంలోనే పార్టీని స్థాపించి అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వారిదేనని పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేయించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయం నేర్పినవారని అనేక సంక్షేమ పథకాలు పెట్టి సుపరిపాలన అందించి గొప్ప నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో నిండిపోయారని అలాంటి మహానుభావులనికి భారతరత్న ఇవ్వటం సబబే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, తాళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు



# నూతన దంపతులకు దయానంద్ ఆశీస్సులు

**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్**



నియోజవర్గంలో శనివారం సాగిన వివాహాలకు హాజరైన శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి భర్త, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, నారాయణవరపు శ్రీనివాసరావు, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ లో చోరీకి పాల్పడ్డ దుండగులు

## రెండు కేసులు బీరు బాటిల్స్ రూ.3 వేలు అపహరణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

లంక సాగర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న బెల్ట్ షాప్ లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. పెనుబల్లి మండలం మండల పాడు గ్రామపంచాయతీ పరిధిలోని లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్ద మండల పాడు గ్రామానికి చెందిన ఓరుగంటి శివకుమార్ కు చెందిన కూల్ డ్రింక్స్, బెల్ట్ షాపులో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగలు షట్టర్ని పగలకొట్టి చోరీకి పాల్పడ్డారు. షాపులో నిల్వ ఉంచిన రెండు కేసులు (24)బీరు బాటిల్లు, పాకెట్ పర్స్ దొంగిలించారని పర్సులో మూడు వేలు రూపాయలు నగదు పోయిందని బాధితుడు తెలిపాడు. ఈ ఘటనపై బాధితుల శివకుమార్ వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వియ్యం బంజర ఎస్సై వెంకటేష్ విచారణ చేపట్టారు.

# యస్.బి.ఐ.టి. లో ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం







**ఖమ్మం సూర్య బ్యూరో..**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇన్నోవేషన్ సెంటర్ న్ను చైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించేందుకు వారిలో ఉన్న నైపుణ్యాన్ని మారుతున్న పరిజ్ఞానానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ విధ్యార్థులు నూతన ఆవిష్కరణలను రూపొందించాలంటే ప్రతి విద్యార్ధి ఆత్మ విశ్వాసం, నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ సెంటర్ ఆరంబించడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమని తెలిపారు. తమ వినూత్న ఆలోచనలను వాస్తవికమైన నమూనాలుగా తీర్చి దిద్దటానికి ఈ సెంటర్ వారిధిగా ఉంటుందన్నారు. దీని ఏర్పాటుకు చొరవ తీసుకున్న కళాశాల యాజమాన్యాన్ని, సిబ్బందిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ప్రత్యేక అతిధిగా విచ్చేసిన టాస్క్ సి.ఇ.ఒ. శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు వయసుస్తో, విద్యతో సంబందం లేదని అన్నారు. విషయ పరిజ్ఞానం కలిగి ఉంటే వినూత్న ఆలోచనలు వాటంతట అవే వస్తాయని తెలిపారు. కళాశాలలోని ఇన్నోవేషన్ సెంటర్ వీటికి సహకరిస్తుందని ఆయన వివరించారు. విద్యార్థుల ఆలోచలను ఆవిష్కరణలుగా మార్చటానికి టాస్క్ సంస్థ ఐ4టియస్ సామాజిక ఆవిష్కరణలు సరళమైన జీవితానికి విభాగాన్ని ఏర్పరచి కళాశాల విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆవిష్కరణలను స్టార్ట్ప్ కంపెనీలుగా తీర్చిదిద్దటానికి తమ సంస్థ నుంచి అవసరమైన సహకారాన్ని విద్యార్థులకు అందిస్తామని తెలియచేసారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలకు ఆహ్వానించినప్పుడు యస్.బి.ఐ.టి కళాశాల నుండి 1200 మంది విద్యార్థులు పాల్గొనడం ఎంతో గొప్ప విషయమని, వాటిలో 42 నమూనాలను ఎంపిక చేసామని, దానికి అనుగుణంగా కళాశాలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. యాజమాన్యం ఇన్నోవేషన్ సెంటర్ ఆరంభించినందుకు ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ సెంటర్ ద్వారా విద్యార్థులను భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దటానికి మా సహకారం ఉంటుందని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ క ళాశాల విద్యార్థులు జీవితంలో ఉన్నత రంగంలో స్థిరపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడుతున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే ఇన్వెర్ వంటి కార్యక్రమాలతో పాటు పలు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని శిక్షణాకార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. తాము భవిష్యత్తులోనూ ఈ ఒరవడి కొనసాగిస్తామని వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్టాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ యస్.బి.ఐ.టి కళాశాలలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు విద్యార్థులు, సిబ్బంది మరియు టాస్క్ సంస్థ సంయుక్తంగా కృషి చేసారని, రాబోయే రోజులలో ఇంక్యుబేషన్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామని తద్వారా విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని యాజమాన్యం తరుపున కావలసి తోడ్పాటును మరింత అందిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన లి- డాక్టర్ కాపాముురళీకృష్ణ



వైరాసూర్యమేజర్ న్యూస్:ఆర్థికంగా వెనుకబడిన వారికి లయన్స్ క్లబ్ వైరా ఆర్థిక సహకారాన్ని అందించడంలో భాగంగా వైరాకు చెందిన ఇంజనీరింగ్ చదువుకునే విద్యార్థి దివ్వెల భరద్వాజ్ కు 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపాముురళికృష్ణ సహకారంతో అందజేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతోజు నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కట్ల సురేష్, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొనినారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర యూత్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం (సూర్య బ్యూరో): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూత్ ఆధ్వర్యాన ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ వద్ద కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కేసీఆర్ కటౌట్ కు పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, సుమారు 1000మంది పేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర యూత్ సభ్యులు సుంకర చిరంజీవి,ఆకుల సాయి, తుపాకుల సాయి, మహ్మద్ కరీం, జూపల్లి ప్రవీణ్, మహ్మద్ క్షారు , జగదీష్, అఖిల్, క్రాంతి,తరుణ్,అజయ్,సోందు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మువ్వా

**- రూ.5లక్షలు విరాళంగా అందజేత**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** పట్టణంలో గుడిపాడు నందు నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గా పార్వతి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి ,శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ ముత్యాలమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్ల యంత్ర విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ లో భాగంగా శనివారం జరిగిన యాగ క్రతువులో మాజీ డిసిసిబి చైర్మన్ , టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలను విరాళంగా అందజేశారు. ఆలయ కమిటి బాద్యులు మువ్వాను శాలువాతో సన్మానింవారు. ఈ కార్యక్రమాలలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం

**మండల విద్యాశాఖాదికారి వై .ప్రభాకర్**



మధిర :సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని మాటూరు గ్రామంలో జిల్లా పరిషత ఉన్నత పాఠశాలల పూర్వ విద్యార్థులు చేయూత నందించారు. శనివారం సుమారు 80 వేల రూపాయల విలువైన స్కూల్ గేటును పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మరిచిపోకుండా అప్పటికి ఇప్పటికి తమ సొంత పాఠశాలగానే భావించిన 2004 - 2005 మాటూరు హైస్కూల్ పూర్వ 10వ తరగతి విద్యార్థులు సుమారు 80 వేల రూపాయల విలువైన స్కూల్ గేటును పాఠశాలకు అందించారన్నారు. పూర్వ విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల భౌతిక అవసరాలను తీర్చినట్లయితే ప్రభుత్వపాఠశాలలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయి అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల సంరక్షణ కోసం పూర్వ విద్యార్థులు చేసిన ఈ ప్రయత్నం చిరకాలం నిలిచి ఉంటుందని పేర్కొంటూ, సౌకర్యాల కోసం కృషి చేసిన పూర్వ విద్యార్థుల సేవలు ఇలానే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, అన్నెం కోటేశ్వరరావు, మాజీ సర్పంచులు మేడిశెట్టి లీలావతి, కొంగల ప్రసాద్, మాటూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రామారావు, సీతారామాంజనేయ కళాపరిషత్ మాటూరుపేట అధ్యక్షులు గద్దం సుబ్బారావు, విలేజ్ సెక్రటరీ కృష్ణారెడ్డి, గ్రామస్తులు ఎర్ర నాగేశ్వరావు ఎక్కిటీల కృష్ణారావు, పుట్టా పుల్లారావు, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



చింతకాని సూర్య మెజర్ న్యూస్:-గూడ్స్ రైలు పట్టాలు తప్పింది శనివారం ఉదయం చింతకాని మండలం పాతర్లపాడు దగ్గర గూడ్స్ రైలు పట్టాలు తప్పింది రైలు ఖమ్మం నుండి విజయవాడకు వెళుతుండగా ప్రమాదానికి గురైంది 113వ గేటు సమీపముకి రైలు రాగానే భారీ శబ్దాలు వచ్చాయి గమనించిన లోకో పైలట్ రైలును నిలిపివేశాడు రెండు భోగీలు పూర్తిగా రైల్వే ట్రాక్ నుంచి పక్కకు జరిగాయి రైలు పట్టాలు తప్పడానికి సాంకేతిక లోకమే కారణమని రైల్వే సిబ్బంది వెల్లడించారు ప్రస్తుతం ప్రమాదం జరిగిన చోట సిబ్బంది తాత్కాలిక రిపేర్లు చేశారు విజయవాడ వెళ్లే మార్గంలో రైళ్ల రాకపోకులకు అంతరాయం ఏర్పడింది పలు రైలు నిలిచిపోయాయి.

# విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలి









**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)** –విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ కల్పన అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కల్పన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థికి కీలక దశ అని చెప్పారు. అందువల్ల చదువుపై దృష్టి సారించి మంచి మార్కులు సాధించి భవిష్యత్తు లక్ష్యం కోసం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకొని ఆ లక్ష సాధనకు కృషి చేయుటకు జీవితంలో క్రమశిక్షణ అత్యవసరమని, క్రమశిక్షణను తమ జీవితాల్లో కలిగియున్న ప్రతి ఒక్కరూ ఎటువంటి లక్షణాన్ని సులభంగా సాధించగలరని అన్నారు. విద్యార్థులు ఈ వయసులో ఎటువంటి వ్యసనాలకు గురికాకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జయశ్రీ , కృష్ణమూర్తి, సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, యాకుబ్, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది రమేష్, బుల్లారావు, రవి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)–భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ సెంటర్ నందు పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, నాయకులు భారత రాంబాబు, పోట్రు వెంకటేశ్వరరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, పానుగంటి రాఘవులు, పుచ్చకాయల నర్సారెడ్డి, ముద్రగడ్డ శివకృష్ణ, పెద్దగౌండ్ల పుల్లారావు, చల్లా రాంబాబు, చల్లా రమేష్, సడియం ప్రకాష్, తేజావత్ వస్త్రం, మీడియం సురేష్, సున్నం చిరంజీవి, వాడే రాంబాబు, మిరియాల కృష్ణ, జవ్వాజీ వీరభద్రం, చల్లా నాగరాజు, శ్రీను, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో కలుపు మొక్క లేకుండా చూసుకోవాలి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణకు హరితహారం పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో కలుపు మొక్క లేకుండా చూసుకోవాలనీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రవీంద్రారావు అన్నారు. శనివారం టేకులపల్లి, పెగళ్లపాడు, రాంపురం, కొత్త తండా, ముత్యాలంపాడు, సులానగర్ గ్రామపంచాయతీలలో ఉన్న నర్సరీలను పరిశీలించారు. ప్రతి నర్సరీలో అన్ని విత్తనాలు మొలకెత్తే విధంగా పెంచాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పెట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీలక్ష్మి, గణేష్ గాంధీ, అదనపు కార్యక్రమ అదికారి కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, లక్ష్మీనారాయణ, సందీప్, సౌజన్య, పవిత్ర, సాంకేతిక సహాయకులు చందమాల్, సురేష్, భీముడు, స్వప్న, ధనలక్ష్మి, క్షేత్ర సహాయకులు లకన్ , సాగర్ , రామచందర్ ,సరితలు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలు బస్టాండ్ సెంటర్లో గల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ , బోడ బాలు, చీమల సత్యనారాయణ, కుమ్మరి కిరణ్ ,రామ, కిషన్ నాయక్ ,లాలు నాయక్, ఎంపీటీసీలు అప్పారావు, బాలకృష్ణ , పాపా నాయక్ ,ఫుల్ సింగ్ నాయక్, రాజా నాయక్, ఉపేందర్ బాబు, లక్ పతి, రవి,బాలాజీ, ఇస్లావత్ నామ నాయక్, బిక్షం, సురేష్ ,రవి తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఢిల్లీలో బిజెపి జాతీయ కౌన్సిల్ సమావేశాలు

**–భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–శనివారం నుండి ఢిల్లీలో జరుగుతున్న బిజెపి జాతీయ కౌన్సిల్ సమావేశాలకు భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి.రంగకిరణ్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఢిల్లీలో నిర్వహిస్తున్నారని, జాతీయ పార్టీ ఆహ్వానం మేరకు ఆయన ఢిల్లీ చేరుకొని సమావేశంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, తెలంగాణలో కూడా ఎక్కువ సంఖ్యలో పార్లమెంటు సభ్యులను గెలిపించేలా పనిచేయాలని సూచించినట్టు తెలిపారు. మరోసారి నరేంద్ర మోడీ సర్కార్ రావడం కొరకు ప్రతి ఒక్కరూ సమాయత్తమయ్యే విధంగా దిశా నిర్దేశం చేసారని తెలిపారు.

## అత్యంత వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్.)–మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ బాలాజీ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గో త్ర నా వ ం ర్చ న కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు.స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ సిబ్బంది అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## భద్రాచలం లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

భద్రాచలం సూర్య (మెజర్ న్యూస్)–10 ఏళ్లలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపింది కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు తో కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ, పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు అకోజు సునీల్ కేసీఆర్ కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే శనివారం జన్మదిన వేడుకలు సందర్భంగా భద్రాచలం పట్టణంలో అకోజు సునీల్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు, రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేశారు.... అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్య%శీ%గా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది కేసీఆర్ అని రానున్న రోజుల్లో ఇటువంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్య ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.తెలంగాణ రాష్ట్రం ప్రజలు సుభిక్షంగా ఉండాలని బి ఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు వైద్య, విద్య ,సాగు ,త్రాగు నీరు, కరెంటు తెలంగాణ లో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకో వచ్చాడని, కెసిఆర్ కిట్ లాంటిఅనేకమైన ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్ర ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మనసున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్. మండల పార్టీ నాయకులు కోలారాజు లంకపల్లి విశ్వనాథ్ .చాట్ల రవి .మహిళా విభాగం నాయకురాలు సీతామహాలక్ష్మి. సీనియర్ నాయకులు కొండముక్కల సాయిబాబు బత్తుల నరసింహులు అయినాల రామకృష్ణ. యువజన నాయకులు మురాల డానియల్ ప్రదీప్ కొలిపాక శివ .మల్లెల లోకేష్. బద్ది బాబి. ప్రదీప్ .పితాని భాను ప్రసాద్. కార్మిక విభాగం నాయకులు చిట్టిమల్ల అనిల్ కుమార్ జైలో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎం.పీ.సీ.విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ విద్యాలయాల్లో చదువుకుంటున్న ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ. విద్యార్థులకు గణిత శాస్త్రం–1బి,2బి మెటీరియల్స్ ను ఉచితంగా పంపిణీ చేయడానికి పుస్తక రచయిత,గణిత శాస్త్ర అధ్యాపకులు టి.హరిబాబు ప్రచురించిన పుస్తకాలను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా చే పుస్తక ఆవిష్కరణ చేశారు.టి.హరిబాబు స్వయంగా రచించి, యారో ఎంటర్ప్రైజెస్ వారి ఆర్థిక సహకారంతో పుస్తకాలను ప్రచురించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు , కేజీబీవీ విద్యాలయాల్లో అభ్యసిస్తున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉపయోగపడటం కోసం వీటిని అందించడం జరుగుతుందన్నారు .పరీక్షల సమయంలో విద్యార్థులకు ఒత్తిడి తగ్గించి



సులభమైన పద్ధతిలో గణితంలో ఎక్కువ మార్కులు సంపాదించడానికి ఈ పుస్తకాలు ఉపయోగపడుతాయి.ఈ పుస్తకానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ముందుమాట రాసి ప్రోత్సహించినందుకు పుస్తక రచయిత హరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని విద్యార్థులందరికీ ఉపయోగపడేలా పుస్తకాలను రచించి, పంపిణీ చేస్తున్న పుస్తక రచయిత హరిబాబును కలెక్టర్ అభినందించినారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు సహాయపడే విధంగా పుస్తకాలను ఉచితంగా సరఫరా చేయడం వలన చాలామంది విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని, ఈ మెటీరియల్ వలన విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధిస్తారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సులోచన రాణి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## కేటీపీఎస్ విశ్రాంత ఉద్యోగులచే చెవిటి మూగ విద్యార్థుల పాఠశాలకు 5 ఫ్యాన్ల వితరణ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– పాల్వంచలోని కేటీపీఎస్ విశ్రాంత ఉద్యోగులు శనివారం నాడు పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీ లోని చెవిటి మూగ విద్యార్థుల అవసరార్థం ఐదు ఫ్యాన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి లింగమూర్తి హుస్సేన్ మల్లేశం వెంకటేశ్వర్లు చంద్రయ్య లక్ష్మయ్య రమేష్ బాబు బుచ్చయ్య దయామని స్వామి దాస్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిషత్ నిధులతో,పలు అభివృద్ధి పనులకు స్థానిక జట్పిటీసి హనుమంతరావు,ఎంపీపి మంజు భార్గవి శనివారం శంకుస్థాపనలు చేసారు ఈ మేరకుమండల పరిధిలోని పాతూరు ,రామానుజగూడెం రాఘవపురం ,మర్కోడు పెద్దూరు, గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో త్రాగునీటి సౌకర్యం, పాఠశాలలో మౌలిక వసతులు తదితర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి ఆయా పనులను శనివారం శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో,ఎంపీడీవో రమాదేవి, ఎంపీ ఓ శ్రీనివాస్, యుడిసి, వెంకటేశ్వర్లు,రాఘవపురం ఎంపీటీసీ కల్తీ సత్యవతి,వైద్యాదికారి రేవంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పదిగ సమ్మయ్య సుతారి కృష్ణ, బీఆరెస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, ఊకే కిషోర్ బాబు, గోగ్గల కాంతు, ఇనుముల ఇందు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందులో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

– 70 కేజీల భారీ కేక్ ను కట్ చేసిన దిండిగల

– పేదలకు అన్నదానం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదిన వేడుకలను మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలుగు తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కెసిఆర్ జన్మదిన కార్యక్రమంలో రాజేందర్ 70 కేజీల భారీ కేకలు కట్ చేసి కల్వకుంట్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఈ రాష్ట్రానికి కారణ జన్ముడని, 2001 నాటి నుండి తెలంగాణ సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్మించి రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని దిండిగల అన్నారు. 60 ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని తెలంగాణ కెసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో ముందడుగు వేసిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగి రెండు నెలలు అయిందని, అప్పటినుండి పార్టీ కార్యక్రమాలు ఏమి లేక పోవడంతో, జోష్ నింపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం లేదని ఎవరు అధైర్య పడవద్దని, రానున్న రోజులు మనమేనని రంగనాథ్ అన్నారు. ఉద్యమాలు టిఆర్ఎస్ శ్రేణులకు కొత్తేమి కాదని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించే ప్రభుత్వాలపై సమర శంఖాన్ని పూరించి అధికారంలోకి వస్తావని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు దేవిలాల్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పి.వి కృష్ణారావు, నాయకులు కావేటి రమేష్, కౌన్సిలర్లు కటకం పద్మావతి, వాంకుడోత్ తార, తోట లలితా శారద, మాధవి, జెకె శ్రీను, సిలివేరి అనిత, సదా బిందు, పాబోలు స్వాతి, వాంకుడోత్ తార తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల వేతనాలు చెల్లించాలని ఎంపిఓకి వినతి



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు ఎంపీఓ చిరంజీవికి వినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న,మండల కార్యదర్శి తొగర సామెల్ మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుంచి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వేతనాల చెల్లింపులు జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో సంగం మండల గౌరవ అధ్యక్షులు రామల్ల మోహన్ రావు, నాయకులు వి.విజయ్, తాంద్రకిరణ్,వై రాధాకృష్ణ, భూక్యతిరుపతి,చిన్న, కె.మహేందర్,పి కన్నయ్య, శ్రీరాములు,రాధాకృష్ణ పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– భారాసా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు .ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధ్యక్షులు కేసిఆర్ 70వ జన్మదిన సందర్భంగా పోరాటాల పురిటి గడ్డ కొత్తగూడెంలో తెలంగాణ కోసం పోరాటం చేసిన తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేసీఆర్ కలలు కన్న తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ పదేళ్ల పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళారని, ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో నేడు అనధికార పవర్ కట్ ఉందని , ఆసరా పెన్షన్లు రెండు నెలలకు ఒకసారి కూడా రావటం లేదని, రైతు బంధు డబ్బులు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటో కార్మికులు దిక్కుతోచని స్థితిలో, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## నూతన సిఐకు శుభాకాంక్షలు తెలిపిన మండల బీఆర్ఎస్ నాయకులు

చర్ల, సూర్య ( మేజర్ న్యూస్)–చర్ల సీఐగా బాధ్యతలు స్వీకరించిన రాజువర్మని చర్ల మండల బీ ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో, మండల నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా స్వయం రాజారావు మాట్లాడుతూ, శాంతిభద్రలకోసం బీ ఆర్ యస్ నాయకులు కార్యకర్తలు సదా సిద్ధంగా ఉంటామని అన్నారు,నూతన సీఐ రాజువర్మ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు పోలిన లంకరాజు. ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి. చర్ల మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు .అధికార ప్రతినిధి ఇరసవడ్ల రాము. పి ఏ సి యస్ డైరెక్టర్ ముమ్మినేని అరవింద్. యూత్ అద్యక్షు కార్యదర్శులు కాకి అనిల్. చంద్రశేఖర్. బీసీ సెల్ అద్యక్షులు దొడ్డి సూరిబాబు. మహిళ అధ్యక్షురాలు పోలురి సుజాత, మండల నాయకులు చింత నాగబాబు, బ్రమ్మనందరెడ్డి, మాధవరావు, శ్యామల, శివ, సయ్యద్ అజీజ్ ,అలవాల బాలు, చల్లకోటి వాసు ,దొడ్డి తాతారావు, పోలిబోయిన నాగేశ్వరరావు, గోసుల నర్సింహారావు, బంటు వెంకటేశ్వర్లు , యూత్ నాయకులు నిరంజన్,బుల్లెబాయి, కిషోర్, సృజన్, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాల అభివృద్ధికై ఎల్టా చేస్తున్న కృషి అభినందనీయం



-జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల ఆంగ్లభాష నైపుణ్యాల అభివృద్ధికి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్న ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఈఓ వెంకటేశ్వర చారి కొత్తగూడెం క్లబ్ లో నిర్వహిస్తున్న స్పెల్ బి డ్రామా పోటీల ప్రోగ్రామ్ ను ప్రారంభించారు .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క కమ్యూనికేషన్స్ స్కిల్స్ ను ఆంగ్లంలో పెంపొందించడానికి ప్రొఫెషనల్ డెవలప్మెంట్ మరియు విద్యార్థుల యొక్క ఆంగ్ల సామర్థ్యాలను పోటీలలో నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులను ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మండల స్థాయిలో



గెలుపొందిన వారిని జిల్లా వ్యాప్తంగా స్పెల్ బి మరియు డ్రామా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు చూడముచ్చటైన ఆహార్యంతో డ్రామాలను అద్భుతంగా నటించారు . విద్యార్థుల యొక్కఆంగ్లంలో వాడిన భాషా చక్కని నైపుణ్యంతో అభినయించారు. ఈ సందర్భంగా ఎల్టా డిస్టిక్ ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న అంతర్గత ఆంగ్ల నైపుణ్యాలను వెలికి తీయటానికి ఈ స్పెల్ బి డ్రామా పోటీలు దోహదపడుతుందని అని అన్నారు. జిల్లా ఆంగ్ల



రిసోర్స్ పర్సన్లు షేక్ మీరా హుస్సేన్, కే సైదులు మాట్లాడుతూ విద్యావ్యవస్థను పరిరక్షించాలంటే ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల విద్యను ఎంతో పెంపొందించుకోవాలని ఈ లక్ష్యం నెరవేరుటకు ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవడం కోసం ఆంగ్ల మాధ్యమంలో ను విస్తరించటానికి ప్రైవేటు విద్యార్థులతో పాటు మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోటీ పడటానికి ఎల్టా తరఫున కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్టా జిల్లా ప్రధనకార్యదర్శి ప్రభాకర్ లయన్స్ క్లబ్ నుండి కూరపాటి శ్రీధర్,చెరుకు శ్రీనివాస్,యూ టి ఫ్ జిల్లా ప్రధనకార్యదర్శి, ఎన్ కృష్ణ,పి ఆర్ టి యూ జిల్లా అధ్యక్షులు డీవీ,యూ టి ఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు ,జిల్లా ఆంగ్ల ఉపాధ్యాయులు జహంగీర్,వెంకన్న,రాంకుమార్,సత్యనారాయణ,తౌర య, ఐలయ్య, ఇంద్రసేన రెడ్డి,జానకి, ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు

-తహశీల్దార్ ముజాహిద్



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖాపరంగా కఠినచర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ముజాహిద్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఆదేశాల మేరకు ఇసుక రవాణాను అడ్డుకునేందుకు చెక్ పోస్టుల వద్ద నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలైన నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక, తాళ్లగొమ్మూరు, మోతే పట్టీనగర్ ప్రాంతాల్లో అక్రమ ఇసుక ర్యాంప్ లను ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ర్యాంపుల వద్ద అక్రమ ఇసుక రవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ట్రెంచ్ కొట్టించాలని ఆదేశించారు. ఎవరైనా... ఎంతటివారైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చెక్ పోస్ట్ లు ఏర్పాటు



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)-మండలంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు రెవెన్యూ అధికారులు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని మోరంపల్లిబంజర చెక్ పోస్ట్ వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బందిని నియమించి నిఘా ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్ట్ ను శనివారం భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్, ఎస్సై సుమన్, డీటీ రామ్ నరేష్ ఆర్ఐలు నరసింహారావు, ముత్తయ్య పరిశీలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలపై నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఇసుక తరలించే వాహనాలను పట్టుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# పాయం చొరవతో పల్లెలు అభివృద్ధి

### పలు సిసి రోడ్ల పనులను ప్రారంభించిన ఎంపీపీ.

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పల్లెల్లో పట్టణాలలో, అభివృద్ధి పనుల్లో భాగంగా పినపాక నియోజకవర్గంకి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు 110 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయించిన సందర్భంగా అశ్వాపురం మండలంలో కట్ట గొందిగూడెం, జగ్గారం, కట్టవారిగూడెం,మారుమూల ఏజెన్సీ గ్రామాలలో పలు సిసి రోడ్ల పనులను ప్రారంభించిన ఎంపీపీ ముత్తినేని సుజాత. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ ఎండి షరీఫ్ ఉద్దీన్, మండల కో ఆప్షన్ ఎస్కే ఖదీర్, ఎంపీడీవో వరప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ, పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దండు సారయ్య ఆధ్వర్యంలో సమ్మక్క, సారలమ్మ గద్దెల ఏర్పాటు

### -కొత్త కాలనీలో తొలి సారిగా వనదేవతల వేడుకలు

### - అలరించిన విచిత్ర వేషధారణలు, కొమ్ము డాన్సులు,




కాళికాదేవి డూప్

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ప్రతి రెండేళ్లకు ఒకసారి సమ్మక్క-సారలమ్మ జాతరను మేడారంలో ఘనంగా జరుపుకుంటున్న తరుణంలో ఇల్లందు పట్టణం నుండి వేలాదిమంది భక్తులు అక్కడకు వెళ్తుంటారు. అయితే ఈ ఏడు కూడా రెండు నెలల ముందు నుండే మేడారంకు భక్తులు వెళ్లి తమ మొక్కులను సమర్పించుకుంటున్నారు. ఈనేపధ్యంలో స్థానిక కొత్త కాలనీ లో నూతనంగా ఏర్పాటుచేసిన వనదేవతల గద్దెల ఏర్పాటు కార్యక్రమాన్ని 13వ వార్డుకు చెందిన దండు సారయ్య నేతృత్వంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శన పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి రప్పించిన కళాకారులు చేసిన నృత్యాలు భక్తుల హృదయాలను ఆకట్టుకున్నాయి. రప్పించిన



## డా.జి.సంజీవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రజాక్



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ డా.జి.సంజీవరెడ్డి ని సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులోని వారి స్వగృహం నందు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. సంజీవ రెడ్డి దశ దిశ నిర్దేశం చేస్తూ భవిష్యత్తులో యూనియన్ ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఉద్యోగుల శ్రేయస్సు కోరుతూ వారికి సహాయ సహకారాలు అందించాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయాణించాలని తెలపడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఐఎన్టిఈసి, కాంగ్రెస్ బలోపేతం చేస్తానని శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సంజీవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్యజిత్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారె డ్డి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు, కార్పొరే ట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఐఎన్టి యుసి, నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి మోరే భాస్కర్ రావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, చుంచుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు బాదవత్ శాంతి, కొత్తగూడెం అగ్రికల్చర్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి అన్వర్, కోనేరు నాగేశ్వరరావు,మాజీ పట్టణ అధ్యక్షులు బండి రాజు గౌడ్,మాజీ మండల అధ్యక్షులు ఎండి హుస్సేన్, ముత్యాల రాజేష్ మైనార్టీ నాయకులు ఇమ్రాన్, మధుసూదన్, బాదావత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నగర్ లో విద్యుత్ పనులు వెంటనే చేపట్టాలి



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )-పాల్వంచ లోని తెలంగాణ నగర్ లో అక్కడి ప్రజలతో కలసి విద్యుత్ విషయం పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ నగర్ వ్యవస్థాపకులు , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లో సుమారు పన్నెండు సంవత్సరాల క్రితం 817 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమి లో 274 నిరు పేద కుటుంబాల వారు తెలంగాణ నగర్ పేరు మీద కాలనీ ఏర్పరచుకున్నారు.అట్టి కాలనీ స్థలం గతంలో తప్పుడు కాగితాలతో కబ్జా చేసుకున్న వ్యక్తి ఆ భూమి తనదే అంటు 2017 వ సంవత్సరం లో జిల్లా కోర్టులో ఎల్ జి ఓ పి 264/2017 కేసు వేసి అక్కడ నివసిస్తున్న ప్రజలందరికి కోర్టు నోటీసు లు పంపినారు అని ఆ కేసు ఇప్పుడికి జిల్లా కోర్టు లో నడుస్తుందని అన్నారు. ఆ సదురు వ్యక్తి 2021 మర్చి నెలలో రాష్ట్ర హై కోర్టు లో విద్యుత్ అధికారులపై మరియు మున్సిపల్ అధికారులపై నాపై డబ్ల్యూ పి 20889/2020 కేసు వేసి తెలంగాణ నగర్ లో విద్యుత్ మరియు మున్సిపల్ కు సంబందించిన వసతులను నిలిపి వెయ్యాలని నోటీసు లు పంపడంతో 2021మార్చి నెల లో విద్యుత్ అధికారులు కాలనీ కి విద్యుత్ సదుపాయం నిలిపివేసినారు అని అన్నారు. ఆ విషయం లో మేము కూడ డబ్ల్యూ పి 13002/2021 ,డబ్ల్యూ 19212/2021,డబ్ల్యూఏ 55/2022,డబ్ల్యూఏ 676/2022 కేసుల్లో తెలంగాణ నగర్ తరుపున హై కోర్టు న్యాయవాది కరుణాకర్ రెడ్డి గారు అద్భుతంగా వాదించి అన్ని కేసుల్లో గెలిపించినారు అయిన కరెంట్ సదుపాయం కల్పించకపోవడంతో మల్లి తెలంగాణ విద్యుత్ శాఖ అధికారుల పై హై కోర్టు లో కాంటెంప్ట్ కేస్ 1794/2022 కేసు వెయ్యగా హై కోర్టు లో తెలంగాణ నగర్ కు తక్షణం విద్యుత్ సదుపాయం కల్పించాలి లేనిఎడల కోర్టు ధిక్కరణ క్రింద పరిగణించ వలసి వస్తుందని స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో విద్యుత్ అధికారులు విద్యుత్ సదుపాయం ఇవ్వడానికి ముందుకొచ్చినారు అని అన్నారు. గత ప్రభుత్వం లో మిగిలిన ప్రాంతాలతో పాటు తెలంగాణ నగర్ కు నూతన విద్యుత్ సదుపాయం కోసం సుమారు 2500000 లక్షల రూపాయలు మంజూరు చేసినారు అని అన్నారు. అట్టి పనులు మొదలు పెట్టగానే స్థానిక ఫారెస్ట్ అధికారులు వచ్చి పనులు నిలిపివేయటం జరిగిందని అసలు ఫారెస్ట్ అధికారులకు ఎటువంటి ఫిర్యాదు తెలంగాణ నగర్ విషయంలో అందకపోయిన వచ్చి పనులు ఆపడం బాధాకరం అని వాపోయారు . తెలంగాణ నగర్ వేసుకున్న 817 సర్వే నెంబర్ లో మొత్తం 2361 ఎకరాల భూమి ఉంటే దానిలో 1790 ఎకరాలు ఫారెస్ట్ భూమి ఉందని రికార్డు లో ఉంది కానీ గత ప్రభుత్వాలు మాలాగే ఇదే భూమి లో పదుల సంఖ్య లో కాలనీలు నిర్మించుకున్నారు ఆ కాలనీ లకు అడ్డురాని ఫారెస్ట్ చట్టం కేవలం తెలంగాణ నగర్ కు మాత్రమే వర్తించడం చాల విడ్డురంగా ఉందని అన్నారు. తెలంగాణ నగర్ తో పాటు డబ్బులు మంజూరైన బంజారా కాలనీ కూడ కొంత రిజర్వు ఫారెస్ట్ లో ఉన్న అక్కడ మాత్రం విద్యుత్ ఫోల్స్ వేసినారు ఎక్కడ మాత్రం ఫారెస్ట్ భూమి అని పనులు నిలిపివేయడం దారుణం అని అన్నారు. ఈ నియోజకవర్గంకు చెందిన ఇద్దరు నాయకులు కనుసన్నల్లో నడుస్తున్న స్థానిక ఫారెస్ట్ అధికారి తీరు మార్చుకొని పేదల కరెంట్ కష్టాలు తీర్చాలని కోరుతున్నాము అని అన్నారు. తెలంగాణ నగర్ ప్రజలు ప్రతిదీ పోరాటాల ద్వారానే సాధించుకున్నారు అని ఇక్కడి ప్రజలకు పోరాటం కొత్తఏమి కాదని అన్నారు. భవిషత్ లో కూడ అన్ని రకాల మౌలిక వసతుల విషయం లో పోరాటం చేస్తూ అవసరం అయితే న్యాయ స్థానం కు వెళ్లి మా హక్కులు సాధించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో వరహాలరావు,శ్రీను,రాము,ప్రశాంత్ ,లక్ష్మణ్ ,కిట్టు,ప్రవీణ్ ,రామినాయుడు,వీరన్న ,వెంకటరమణ,మల్లిక,మణెమ్మ,అన్నపూర్ణ,శాంత,మంగ,రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు



### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వనమా

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి వనమా స్వగృహంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాట్లు వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ కలసాకారం చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిన తెలంగాణ బాపు అని వనామా అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ ని కట్ చేసి కెసిఆర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఎడవల్లి కృష్ణ , రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కిలారి నాగేశ్వరరావు, పాల్వంచ జడ్పిటిసి బరపాటి వాసుదేవరావు, పాల్వంచ ఎంపీపీ మడకం సరస్వతి, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ బుక్య సోనా, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ మహిపతి రామలింగం, సొసైటీ వైస్ చైర్మన కంపెల్లి కనకేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో భారీగా గంజాయి స్వాధీనం

**-నిషేధిత గంజాయిని తరలిస్తున్న 8 మంది అరెస్ట్**

**-కోటి విలువ చేసే 4 క్వింటాల గంజాయి స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



కొత్తగూడెం క్రైమ్ .సూర్య (మేజర్ న్యూస్ )-భద్రాచలం టౌన్ పోలీసులు శుక్రవారం హైద్రాబాద్ కు తరలిస్తున్న 4 క్వింటాల నిషేధిత గంజాయిని స్వధీనం చేసుకున్నాట్లు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ విలేఖర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 16వ తేదీన పి.వి. యన్. రావు సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, భద్రాచలం టౌన్ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఉదయం 4 గంటల సమయంలో ఒడిస్సా రాష్ట్రం, ముల్కాన్ గిరి నుండి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ కి చెందిన బస్సును తనిఖీ చేసినట్లు తెలిపారు. పోలీసులను గమనించిన ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బస్ నుండి దిగడానికి ప్రయత్నిస్తుండగా పోలీస్ వారు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, బస్ లో మరో 7 గురు అతని సమీప బందువులు కలిసి సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో గంజాయిని రవాణా చేస్తున్నట్లు నిర్దారించుకున్నట్లు పేర్కొన్నారు. వీరు ప్రభుత్వ నిషేధిత గంజాయిని కలిమెల, మల్కనగిరి, ఒడిస్సా రాష్ట్రం నుండి కోలా ఆనంద్ అలియాస్ బుజ్జి, బాల్ రెడ్డి ల నుండి సుమారు 4 క్వింటాల గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఆ గంజాయిని ప్లాస్టిక్ ట్రేల అడుగు భాగంలో, డోర్ మ్యాట్ ల మధ్య భాగంను కత్తిరించి వాటిని ఒక దానిమీద మరొకటి పేర్చి, వాటి మధ్య భాగాలలో వారు కొనుగోలు చేసిన గంజాయి ప్యాకెట్లను ఎవరూ కనిపెట్టకుండా దాచిపెట్టి రవాణా చేస్తున్నారని అన్నారు. సాదారణ ప్రయాణికులు లాగా బస్సు సిబ్బందిని, తోటి ప్రయాణికులను నమ్మించి ప్లాస్టిక్ డోర్ మ్యాట్ లు అమ్మే వాళ్ళలా నటిస్తూ అక్రమంగా గంజాయిని హైదరాబాదుకు తరలించి, అక్కడ అధిక ధరకు అమ్మే దురుద్దేశ్యం తో వెళ్ళుతున్న క్రమంలో భద్రాచలం టౌన్ పోలీసులు సదరు వ్యక్తులను అరెస్టు చేసారని తెలిపారు. సుమారు ఒక కోటి రూపాయల విలువ గల ప్రభుత్వ విషేధిత గంజాయిని పోలీసు వారు స్వాధీనపర్చుకొని నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన నిందితుల్లో హర్యానా రాష్ట్రనికి చెందిన ఏ1. బన్జీత్ హథసింగ్,ఏ2.రవిదాస్, ఏ3. సూరజ్ బాన్, ఏ4.గన్న, ఏ5. తక్ దిర్, ఏ6. రామ్ మోహర్, ఏ7. సుందర్, ఏ8. రాజ్ పతి పై కేసులు నమోదు చేశామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల అక్రమరవాణాను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగానే విషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని హెచ్చరించారు. స్కూళ్లు, కళాశాలల్లో చదివే పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటయ్యి తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లాలో కూడా యువత మత్తు పదార్థాలను వినియోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగింది. ఎవరైనా మత్తు పదార్థాలను తీసుకొంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

## పాలక మండలి సమావేశంలో చర్ల మండల సమస్యలు పరిష్కరించాలి-సీపియం



చర్ల ,సూర్యా (మేజర్ న్యూస్) -ఐటీడీఏ పాలకమండలిలో రేపు జరిగే సమావేశంలో చర్ల మండలంలో ప్రధాన సమస్యలు పరిష్కరించేలా చర్చించాలని సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ అన్నారు మండలంలో ముఖ్యంగా వద్దిపేట చెక్‌డాం అగ్నిమాపక కేంద్రం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముంపు గ్రామాలకు ఇళ్ల స్థలాలు కోరగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం వలస గ్రామాలకు కుల ధ్రువీకరణ పత్రాలు దానితోపాటు మిషన్ భగీరథ వాటర్ సప్లై అన్ని గ్రామాలకు అందేలా నీటి సప్లై బిఎస్ రామయ్య నగర్ కు కరెంటు సౌకర్యం చర్ల పిహెచ్సికి పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది మరియు పెండింగ్ లో ఉన్న పోడు భూములకు పట్టాలు పెండింగ్లో ఉన్న తునికాకు బోనస్ పూర్తి స్థాయిలో అందించడం రెగ్యులర్ విద్యాధికారి నియమించడం తదితర సమస్యలను పరిష్కరించాలని మండల స్థాయి ప్రజాపతి నిధులు అధికారులు సొరవ చూపాలని డిమాండ్ చేశారు.

## స్పెల్లింగ్ విజార్డ్ పోటీలో టేకులపల్లి విద్యార్థి ప్రతిభ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థి జిల్లా స్థాయి స్పెల్లింగ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. తెలంగాణ ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం, ఎస్ సి ఈ ఆర్ టి మరియు భారత్ ఫౌండేషన్ జిల్లా స్థాయి పోటీలు కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ పోటీలలో డ్రామా స్పెల్ రిసార్ట్ విభాగంలో మెంతైన నీరజ్ రెండో స్థానంలో నిలిచినట్లు విద్యార్థి తండ్రి మంతెన శేషగిరి తెలిపారు. గైడుగా పాఠశాల ఉపాధ్యాయులు ఎం రవీందర్ వ్యవహరించారు. దీనితో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నీరజ్ జిల్లా స్థాయిలో రెండో స్థానం సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## బందును విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు

**-ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు**



కొత్తగూడెంఅర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన కార్మిక ,కర్షక ,వ్యాపార వర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎఐటియూసి జిల్లా కార్యదర్శులు కంచర్ల జమలయ్య, గద్దాడ నగేష్ లు అన్నారు. శనివారం స్థానిక కూరగాయల మార్కెట్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు ,రైతాంగ కూలీలు, రైతులపై అన్ని వర్గాల ప్రజలపై భారం మోపే ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని గత 20 రోజుల నుండి దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని ఏఐటీయూసీ ఇతర సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెం నుండి పాల్గొన్న అన్ని వర్గాల సంఘాలు, ప్రజలకి ఏఐటీయూసీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు .భవిష్యత్తులో మునుముందు అనేక పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని కార్మిక కర్షకులు ఐక్యతతో హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెంకటేశ్వర్లు ,11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాసు,కూరగాయల వర్తక సంఘ నాయకులు టి నరసింహ ,రహిమన్ ,అంజద్, గిరిజన సంఘం నాయకులు బానోతు చందర్ కూరగాయలసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త ' సేవాలాల్ మహారాజ్ ' తహశీల్దార్ పున్నం చందర్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** దేశం గొప్ప గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని బోనకల్ తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఉన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బోగ్ భండార్ నిర్వహించి అనంతరం సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పున్నం చందర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, హింసకు ప్రజలు దూరంగా ఉండాలని సేవాలాల్ మహారాజ్ పిలుపునిచ్చారని తెలిపారు. సమాజానికి ఆయనచేసిన సేవలు ఎనలేనివని, అటువంటి గొప్ప వ్యక్తి చూపించిన బాటలో పయనించి దేశాభివృద్ధికి పాటుపడాలని, సేవాలాల్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని మండల గిర్దావర్ గుగులోతు. లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, మాజీ జెడ్పీటీసీ బానోతు కొండా, యువ నాయకుడు బీపీ నాయక్, నాయకులు గుగులోతు పంతు, గుగులోతు నాగేశ్వరరావు, బానోతు శ్రీనివాస్, భూక్యా సైదా (గుర్కా), తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల భూములను కాపాడండి

### మాజీ జెడ్పిటిసి బానోతు కొండా




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కాపాడాలని మాజీ జెడ్పీటిసి బానోత్ కొండా బోనకల్ తహశీల్దార్ పున్నం చందర్ ను కోరారు. శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం సంగు సేవాలాల్ జయంతి కార్యక్రమం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో బానోతు కొండ మాట్లాడుతూ... గతంలో గిరిజనులకు ప్రభుత్వం సేద్యం చేసుకునేందుకు బోనకల్ గ్రామంలో లబ్ధిదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేశారన్నారు. కానీ ఆ భూమి చౌడు నెల కావడంతో పంటలు సరిగా పండక అట్టి భూములను కొందరు ఖాళీగా ఉంచారని, ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అట్టి భూముల్లో పాల డైరీ ఏర్పాటు కోసం కొందరి భూములను తీసుకొని శంకుస్థాపన కార్యక్రమం చేశారన్నారు . పాల డైరీ ఏర్పాటుతో భూములు కోల్పోయే రైతులకు మరో చోట భూమితో పాటు పాల డైరీలో ఇంటికో ఉపాధి కల్పిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు బానోతు కొండా తెలిపారు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత కూడా పాల డైరీ ఊసూ లేదని, దీంతో అప్పటి నుండి కొంతమంది గిరిజన రైతులు సేద్యం చేస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల డైరీ ఏర్పాటు కోసం అట్టి భూములను పరిశీలిస్తున్నట్టు వార్తా కథనాలు వెలువుతున్నాయని తాము పాల డైరీ ఏర్పాటుకు వ్యతిరేకం కాదని భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు మరొకచోట భూమి ఇచ్చి పాల డైరీలో ఉపాధి కల్పించాలని కోరుతున్నామని గతంలో గిరిజన రైతులకు ఇచ్చిన మాటను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సంబంధిత అధికారులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పున్నం చందర్, ఆర్ఐ గుగులోతు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, గిరిజన నేతలు గుగులోతు పంతు నాయక్, బిపి నాయక్, గుగులోతు నాగేశ్వరరావు, బానోత్ శ్రీనివాసరావు, భూక్య సైదా, పాల్గొన్నారు.

## దేశవాళీ తెల్ల చేపల పెంపకంపై శిక్షణ ముగింపు...





**కూసుమంచి సూర్య మేజన్ న్యూస్ :** పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము వారి ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న "దేశవాళి తెల్ల చేపల పెంపకం " అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మూడు రోజులు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట,భద్రాద్రికొత్తగూడెం, మరియు నల్లగొండ జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. ఈ సందర్భంగా బి. లవ కుమార్, మత్స్య శాస్త్రవేత్త, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (రిటైర్డ్), కె.వి.కె గడ్డిపల్లి, సూర్యాపేట జిల్లా చేపల పెంపకంలో గల మేలైన యాజమాన్య పద్ధతుల మీద మాట్లాడుతూ చేపల పెంపకానికి సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా రైతు వారి భాషలో మత్స్య రైతులకు వివరించడం జరిగింది.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ ఈ చేపల సంపద వల్ల రైతులు ఎన్నో ప్రయోజనాలు మరియు లాభాలు గడించవచ్చని అదేవిధంగా చేపలతో పాటుగా మంచినీటి రొయ్యలను కూడా పెంచి మన తెలంగాణ రైతులు మరింత ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా ముందుకు సాగాలని కోరారు. బి.రవీందర్ మత్స్య శాస్త్రవేత్త చేపల చెరువులలో సహజ సిద్ధంగా చేపల కోసం తయారయ్యే నీటి ప్లవకాల యొక్క ప్రయోజనాల గురించి మరియు వాటి యొక్క తయారీ గురించి తెలంగాణ మత్స్యకారులకు క్లుప్తంగా వివరించడం జరిగింది.కుమారి బి. చాముండేశ్వరి, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్, ఖమ్మం జిల్లా, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సబ్సిడీ పథకాల గురించి మరియు చేపల యొక్క పట్టుబడి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. చివరిగా శిక్షణ ప్రశంస పత్రాలను రైతులకు అందజేయడం జరిగింది.

## పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ ,స్కాలర్షిప్ విడుదల చేయాలి

**పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్..**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యూ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయిమెంట్, పెండింగ్ లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలని కోరారు. పేద విద్యార్థులు స్కాలర్షిప్స్ మీద ఆధారపడి చదువులు కొనసాగిస్తున్నారని, హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, అద్దె భవనాలలో నడుస్తున్న హాస్టల్స్ కి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ సభ్యులు గోపి రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు ఆనంద్, రవి, కిషోర్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ పుట్టినరోజు

**వేయ్యి మంది విద్యార్థులకు బిస్కేట్స్ పంపిణీ**

**పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా శనివారం మండలం లోని పలు ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు వేయ్యి మందికి బిస్కెట్స్ పంపిణి చేశారు.మండల కేంద్రంలో తొలుత కేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులతో పాటు ప్రవేట్,ప్రభుత్వ కార్యాలయాలలో స్వీట్లు పంపిణీ చేశారు.మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,జడ్పీవై చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,డి సీ ఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ తెల్లగొర్ల లింగస్వామి, టీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు నాగేశ్వరరావు,కందిమళ్ల శివప్రసాద్, ఖాసింసాహెబ్, చిలకల భూషయ్య పాల్గొన్నారు.



# రైజింగ్ కిడ్స్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు లోని శ్రీరాంనగర్లో గల రైజింగ్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ మాట్లాడుతూ...ప్రతి ఏట స్కూల్లోని పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు ఉచిత కంటి, పంటి పరీక్షలను చేస్తున్నట్లు తెలిపారు. తమ స్కూల్లోని విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతకు అనుగుణంగా టీచర్లతో బోధనను చేపిస్తున్నట్లు తెలిపారు . అదేవిధంగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఆటల్లోనూ నైపుణ్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు వర్మ, స్కూల్ స్టాప్ పాల్గొన్నారు.

# నేడు హనుమంతు కృష్ణయ్య 19వ వర్ధంతి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్లు గ్రామంలో కామ్రేడ్ హనుమంతు కృష్ణయ్య 19వ వర్ధంతి వేడుకలు నేడు నిర్వహించడం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ శనివారం ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 9 గంటలకు స్మారక స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం 9:30 కు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు పేర్కొన్నారు. ఆయనతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నట్టు తెలిపారు . సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# చదువు తోనే సమాజ ప్రగతి

**ఉత్తమ ఫలితాలు సాధించాలి - ఎంఈఓ**



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** చదువుతోనే సమాజ ప్రగతి చెందుతుందని ఎంఈఓ జయరాజు అన్నారు. శనివారం ఏనుకూరులోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో పదవ తరగతి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడుకోలు కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితరాల పౌరులని, క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులకు,చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్యసాధకుడు కేసీఆర్

**సింగరేణి ఘనంగా కేసీఆర్ పుట్టిన రోజు వేడుక**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి17)మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకను శనివారం కారేపల్లి ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వైరా నియోజవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆదేశాలతో బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబురాలను జరిపారు. ఈసందర్భంగా జడ్పీటీసీ జగన్ మాట్లాడుతూ కోట్లాది మంది తెలంగాణ ప్రజలు కలను సాకారం చేసిన కార్యసాధకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రాని అభివృద్ధి పథంలో నిలిపి దేశానికి మార్గదర్శంగా నిలిపారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ జడల వసంత, బీఆర్ఎస్ నాయకులు జడల వెంకటేశ్వర్లు, డొంకెన రవీందర్, షేక్ గౌసుద్దీన్, సోమందుల రాము, ఆదెర్ల రాములు, జుంకీలాల్, పెద్దబోయిన సురేష్, కొనకండ్ల శ్రీకాంత్, గంగరబోయిన సత్యనారాయణ, పొక్కిలి యుగుంధర్, మత్రు, ఖలీలుల్లాఖాన్, సద్దాం, బూదీ, అబ్దుల్ వాహెబ్, సోను, ముస్తాక్, రామకృష్ణ తదితరులు పాల్గన్నారు.

# ఇండియన్ బ్రిలియన్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో స్టేట్ టాపర్‌గా నిలిచిన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్స్ (అసోసియేటెడ్ విత్ తెఫ్) వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని కె.గాయత్రి తన్విష రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందినది, భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో అథిదులచే మెమోంటో స్టేట్ టాపర్ సర్టిఫికేట్‌లను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో అభినందన సభ ఏర్పాటు చేసి, స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన కె.గాయత్రి తన్విషని అభినందించి, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభ కనపరుస్తున్నారంటూ, విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణ, అలవాట్లు, కష్టపడే తత్వం, ఆచరణ వంటి విత్తనాలు నాటితే గెలుపు అనే పంట వస్తుందని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని పొందుతూనే సామాజిక స్పృహతో మేధావులుగా తీర్చిదిద్దబడాలని, ప్రతి విద్యార్థి న్యాయంగా, నీతిగా, నిజాయితిగా జీవించాలని తెలియజేస్తూ విద్యార్థులలో అమోఘమైన స్ఫూర్తిని నింపి వారిని ప్రేరేపిస్తూ వారి భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ




అన్ని రంగాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ద్యేయంగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలియజేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో తన ప్రతిభను చూపి మొదటి బహుమతి పొందిన కె.గాయత్రి తన్విషని అభినందించి, ఆశీర్వదించారు. రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులను బహుముఖ ప్రజ్ఞాశాలులుగా తయారు చేస్తూ వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తూ వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చుదిద్దుతున్నామని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దరిపల్లి కళాశాల - జెబిఐటి కళాశాలతో కుదిరిన టెక్నికల్ భాగస్వామ్యం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) లో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల జె.బి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (యుజి సి అటానమస్ కళాశాల), హైదరాబాద్ వారితో ఏఐసిటిఈ మార్గదర్శన్ లో భాగంగా డేర్ కళాశాలతో టెక్నికల్ భాగస్వామ్యం కుదిరింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెబిఐటి కళాశాల అకాడమిక్ డీన్ ఎం.డి సలావుద్దీన్ మాట్లాడుతూ ఏఐసిటిఈ మార్గదర్శన్ ప్రోగ్రాం లో భాగంగా డేర్ కళాశాలకి అవసరమైన అసెస్మెంట్ ర్యాంకింగ్ కొరకు నాక్, ఎన్ ఐ ఆర్ ఎఫ్, ఎన్ బీఏ తదితర సంస్థలలో ర్యాంకింగ్ సాధించడానికి కావలసిన టెక్నికల్ పర్యవేక్షణ కోసం జెబిఐటి కళాశాల వారితో అవగాహన ఒప్పందం కుదిరిందని తెలియజేసినారు. అంతే కాకుండా కళాశాలకు సంబంధించిన ఫ్యాకల్టీ విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాకల్టీ బృందంచే తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దరిపల్లి కళాశాల విద్యాసంస్థల అధినేత ప్రిన్సిపల్ డాక్టర్ డి.కిరణ్, కరస్పాండెంట్



దరిపల్లి స్వాతి, ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్, కళాశాల సిబ్బంది రవిచంద్ర, ప్రభాకర్, రమ్యశ్రీ, ప్రసన్న, పుల్లయ్య, రాజా, ప్రవీణ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అవగాహన ఒప్పందాన్ని విజయవంతం చేశారు.

# పెనుబల్లి మండలంలో డాక్టర్ మట్టా పర్యటన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. మండలంలోని పెనుబల్లి, కొండ్రుపాడు, కారాలపాడు గ్రామాల్లో పలు కార్యక్రమాలకి హాజరైయ్యారు. పెనుబల్లి గ్రామంలో మల్లెల, మిద్దె, కుక్కా వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, పంది వెంకటేశ్వరావు, చీకటి చిన్న నరసింహారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, ఈడ కమలాకర్ రావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, దొంతు మాధవరావు, వంగా నిరంజన్ గౌడ్, చిలక బత్తుల చెన్నారావు,



మల్లెల రాజా, గోదా చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార పరపతి సంఘం లోని గోడౌన్లను తనిఖీ చేసిన: ఏడిఏ





**ఎరువులు ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే సహించేది లేదు**

**ఏడీఏ ఎస్.విజయచంద్ర**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎరువుల ను ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర హెచ్చరించారు. మండలం లోని అప్పలనరసింహాపురం, పైనంపల్లి,మోటాపురం, నేలకొండపల్లి దుకాణాలను, మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లోని గోడౌన్లను శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. స్టాక్ ప్రకారం నిల్వలు ఉన్నాయా లేదా అని స్వయంగా గోడౌన్ లకు వెళ్లి ప్రత్యేకంగా లెక్కించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎరువులు రైతులకు సరిపడా అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు.ధరల విషయంలో ఒక్క పైసా ఎక్కవగా విక్రయించిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ-పాస్ ద్వారా అమ్మకాలు చేపట్టాలని సూచించారు.రైతులను ఇబ్బంది పెడితే సహించమని అన్నారు.ఈ విషయంలో ఒక్క పైసా ఎక్కువగా విక్రయించిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈపాస్ ద్వారా అమ్మకాలు చేపట్టాలని సూచించారు.రైతులను ఇబ్బంది పెడితే సహించమని అన్నారు. అదేవిధంగా ఉదృతం అవుతున్న తెలిసి పురుగు యజమాన్యం పద్ధతులు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ (డిఆర్ఓ) పి.సురేష్ కుమార్ పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు శనివారం వితరణ చేశారు. అదేవిధంగా వారి అల్పాహారం కోసం 4వేల రూపాయలను పాఠశాలకు అందజేశారు .ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ హరికృష్ణ, వై. మధు, ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, ఉపాధ్యాయుడు జలంధర్, సిపిఐ నాయకుడు నారపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** వేరు వేరు ప్రదేశాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలంలో పెనుబల్లి గ్రామం నుండి గంగదేవి పాడు గ్రామం వెళ్లే దారిలో గొల్లమందల లక్ష్మణరావు బైక్ పై గంగదేవిపాడు వైపు వెళు తుండగా గంగదేవిపాడు నుండి వియ్యం బంజర వస్తున్న బొలోరె వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం రంగారావు బంజర వద్ద ఆగి ఉన్న టాటా ఏసీ ని ద్విచక్ర వాహనంపై వియ్యం బంజర వైపు వస్తున్న గుర్తుతెలియని వ్యక్తి ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు గుర్తించి హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం లక్ష్మణరావును ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సింగరేణి ఎస్సై పుష్పాల రామారావుకు పౌర సన్మానం..

### సేవలకు సలాం చేస్తున్న ప్రజలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 17)ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి ప్రజా సేవలో నిమగ్నమై అందరి అభిమానలకు చూరగొన్న కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావుకు యువకులు, పెద్దలు రాజకీయపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు చేత పౌరన్మానం అందుకుంటున్నారు.ఏడాదిన్నర కాలం విధులు నిర్వర్తించి ఎస్సై పుష్పాల రామారావు ప్రతి నిత్యం పేదలను, బాధితులను అక్కున చేర్చుకుంటూ విధి నిర్వాహణ సాగించారు. ఏజన్సీలో పోడుదారులకు,ఫారెస్టు అధికారుల మధ్య ఉద్రిక్తతల పరిస్థితిలలో సైతం ఇరువర్గాలను సందర్భోచితంగా సముదాయించి పరిస్థితులను చక్కపెట్టారు.మండలంలో ప్రజా సేవలో తరించి బదిలీపై వెళ్తున్న ఎస్సై రామారావు ప్రజాసన్మానాలు అందుకుంటున్నారు. శనివారం కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, ఉపాధ్యాయ సంఘాలు, ముదిరాజ్ సంఘంనాయకులు కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైను సన్మానించి, ఉన్నతపదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాఫ్, బానోత్ హీరాలాల్, గుగులోత్ భీముడు, నూనావత్ సాయికిరణ్,శ్రీకారంత్, వంశీ, ప్రేమ్చంద్,జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు దారావత్ వికాస్, వీరు,టీడీపీ నాయకులు ఎస్కె.యాకూబ్ అలీ,కంచి రమేష్,ముదిరాజ్ సంఘం నాయకులు తురక నారాయణ, సాంబయ్య,బోళ్ల కొమరయ్య, పెర్ని వెంకటేశ్వర్లు, విక్రమ్,సారంగపాణి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కారేపల్లిలో ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 17)ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు అన్నారు.శనివారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా,సాంస్కృతిక వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలం దానం చేసిన నేదునూరి నరేష్,రమేష్ తోపాటు ప్రభుత్వ కళాశాలకు సహకరించిన దాతలు డాక్టర్ పర్సా పట్టాభి రామారావు%--%విజయలక్ష్మి దంపతులు, ప్రముఖ వ్యాపారులు మొరిశెట్టి శంకర్ నారాయణ%--%సరోజినీ,సురేష్ బాబ్ %--% వంజుల దంపతులను సన్మానించారు. ఈసంధర్భంగా ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం ఆధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ పర్సా పట్టాభి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యా, వైద్యంకు తగు ప్రాధాన్యత ఇవ్వటంలో శ్రద్ద చూపక పోవటంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర స్దాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి కారేపల్లి కళాశాల గుర్తింపు తీసుకవస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు.ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, కళారూపాలు ఆకట్టుకున్నాయి.

